



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 23-03-2024 సంపుటి : 06 సంచిక : 193 పేజీలు : 8 వెల : రూ 3-00

## 'నా అన్నయ్యకు స్వాగతం'..

### భూటాన్‌లో ప్రధాని మోదీకి ఘన స్వాగతం..



'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొరుగు దేశాలతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే భూటాన్‌తో భారత్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం శుక్రవారం భూటాన్ చేరుకున్నారు. పారో విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. విమానాశ్రయంలో ఆయనకు భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే స్వాగతం పలికారు. పారో అంతర్జాతీయ విమానాశ్రయం నుండి థింపూ వరకు 45 కి.మీ పొడవునా భారత్, భూటాన్ దేశాల జాతీయ జెండాలతో అలంకరించారు. మార్గానికి ఇరువైపులా నిలబడి ఉన్న భూటాన్ ప్రజలు ప్రధాని మోదీకి ఘనస్వాగతం పలికారు. భారత్, భూటాన్ దేశాల మధ్య క్రమం తప్పకుండా ఉన్నత స్థాయి మార్పిడి సంప్రదాయానికి అనుగుణంగా మోదీ ప్రభుత్వం 'నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ'లో భాగంగా ఈ పర్యటన సాగుతుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భూటాన్ ప్రధాని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ 'ఎక్స్'లో హిందీలో 'భూటాన్‌కు స్వాగతం, నా అన్నయ్యకు' అని రాశారు. గతంలో మోదీ భూటాన్ పర్యటనపై 'ఎక్స్'లో ఓ పోస్ట్ చేశారు. భారత్– భూటాన్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన వివిధ కార్యక్రమాల్లో భూటాన్‌కు వెళ్తున్నాను. భూటాన్ రాజుతో పాటు భూటాన్ నాల్గవ రాజు, ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్‌గేని కలవడానికి సంతోషిస్తు న్నాను. అంటూ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చారు. ఈ పర్యటన మార్చి 21 నుంచి 22 వరకు జరగాల్సి ఉండగాభూటాన్‌లోప్రతికూల వాతావ రణం కారణంగా ఒకరోజు వాయిదా పడింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ భూటా న్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, భూటాన్ నాలుగో రాజు జిగ్మేసింగ్యే వాంగ్‌చు క్‌లను కలుస్తారు. అతను తన భూటాన్ కౌంటర్ షెరింగ్ టోబ్గేతో కూడా చర్చలు జరుపుతారు. ఇరుదేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక, ప్రాంతీయ విషయాలపై అభిప్రాయాలను పరస్పరం బలోపేతం చేయడానికి వీలుకల్పిస్తుందని విదేశాంగమంత్రిత్వశాఖఒక ప్రకటనలో తెలిపింది. విధివిధా నాలను చర్చించడానికి అవకాశం కలిగిందన్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్

**ఇది ఓ వందకోట్ల వ్యవహారం మాత్రమే కాదు**
**ఇందులో 600కోట్ల వరకు చేతులు మారాయి**
**ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ మాత్రమే**
**కవితతో నేరుగా మాట్లాడినట్లు ఇడి**
**అధికారుల వెల్లడి**
**కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశ పెట్టిన ఇడి**





న్యూఢిల్లీ,మార్చి22(: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందనిఇడి కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్లు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారంఅందించామని,అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ వెల్లడించింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగించిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజ్రీవాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించాడని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజ్రీవాల్ డబ్బు డిమాండచేశారని, విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు **(మిగతా 2లో )**

## రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి

**తెలుగుజాతిని నెం.1గా నిలపడమే చంద్రబాబు విజన్**
**జగన్ విధ్వంసక పాలనతో 30ఏళ్లు వెనక్కి వెళ్లిన ఏపీ**
**బ్రేక్ ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్**



మంగళగిరి,ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా నెం.1గా నిలపాలన్నదే చంద్రబాబు నాయుడు ఆలోచన అని, ఇందుకోసం ఆయన అహర్నిశలు కృషిచేస్తూనే ఉంటారని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పిఇపిఎల్ టవర్స్ అపార్ట్ మెంట్ వాసులతో యువనేత శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేశారని తెలిపారు. ఆయనకు జగన్ లా డబ్బు సంపాదించాలన్న కోరిక ఉంటే ఆనాడే వెయ్యి ఎకరాలు కొనేసి ఉండేవారన్నారు. కుల,మతాలకు అతీతంగా పనిచేసేవారిని చంద్రబాబు ప్రోత్సహిస్తారని, నాడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు హైదరాబాద్ లో ఎమ్మెల్యే ఆర్కే సోదరుడు అయోధ్యరామిరెడ్డికి చెందిన రాంకీ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ సంస్థను ప్రోత్సహించింది చంద్రబాబేనని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధిని చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయారు, ఈ విషయంలో ఆనాడే బాబుకు స్పష్టమైన విజన్ ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల విధ్వంసక పాలనలో రాష్ట్రం 30ఏళు వెనక్కి వెళ్లిందని ఆవేదన చెందారు. 2014లో రాష్ట్రవిభజన ఆంధ్రులు కోరుకున్నది కాదు. రాజకీయాల కోసం అడ్డగోలుగా విభజించారు. ఆరుదశాబ్దాలు కలసి అభివృద్ధి చేసుకున్న హైదరాబాద్ ను వదలి కట్టుబట్టలతో ఆనాడు బయటకు వచ్చాం. క్లిష్టపరిస్థితుల్లో సిఎం అయిన చంద్రబాబు అన్నివిధాలా ఆలోచించి అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. నాడు ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ కూడా ఆనాడు అమరావతి రాజధానికి అంగీకరించి 30వేల ఎకరాలు ఉండాలన్నారు.


## ఏపీలో డ్రగ్స్ కలకలం



విశాఖపట్టణం, మార్చి 22,ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ దొరకడం కలకలం రేపింది. ఇప్పుడు దీని చుట్టూ రాజకీయం నడవబోతోంది. ఇప్పటికే దీనిపై అధికార ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. వారికి అనుకూలవైన మీడియాలో ఎదుటి వారిపై కథనాలు వండివారుస్తున్నారు. బ్రెజిల్ నుంచి విశాఖ పోర్టుకు వచ్చిన ఓ కంటెయినర్‌లో డ్రగ్స్ ఉన్నాయని అధికారులు గుర్తించారు. ఒకట్రెండు కాదు ఏకంగా పాతిక వేల కిలోలు సరకు చిక్కింది. సీబీఐ చెప్పిన వివార ప్రకారం బ్రెజిల్‌లోని శాంటోస్ పోర్టు నుంచి వచ్చిన ఎస్ఈకేయూ 4375380 నెంబర్ ఉన్న కంటైనర్‌లో సరకు గుర్తించారు. సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్ కంపెనీ పేరుతో వచ్చిన ట్రక్‌లో డ్రగ్స్ ఉన్నట్టు తేల్చారు. ఈ విషయాన్ని ఇంటర్‌పోల్ అధికారులు సీబీఐకి అప్పగించారు. అప్రమత్తమైన సిబీఐ విశాఖ వచ్చిన కంటైనర్‌ను ఈ నెల 16 చెక్ చేశారు. బ్రెజిల్ నుంచి వచ్చిన కంటైనర్‌లో 25కిలోల చొప్పిన వెయ్యిబ్యాగ్లు గుర్తించారు. అందులో ఎండిన ఈస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. ల్యాబ్‌కు పంపించి పరీక్షలు జరిపారు. ర్యాండమ్‌గా బ్యాగ్‌లు చెక్ చేస్తే నల్లమందు, మార్ఫిన్, కొకైన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కలిన్, మెథాక్వలోన్ వంటి డ్రగ్స్ ఉన్నట్టు తేలింది. ఇది ఓవరాల్‌గా చెక్ చేసినప్పుడు తేలిన విషయం. ఇంకా పూర్తిగా పరిక్షలు చేస్తే ఏ బ్యాగ్‌లో ఎంత శాతం డ్రగ్స్ ఉన్నాయో తేలనుంది. ఒక్కో బ్యాగ్‌లో ఎంత శాతం డ్రగ్స్ ఉన్నట్టు గుర్తించినా దేశంలో అతి పెద్ద డ్రగ్స్ సరఫరా అవుతుందని అంటున్నారు. దీని ఖరీదు లక్షల కోట్లలో ఉంటుందని చెబుతున్నారు. ఇది యావత్ దేశాన్నే షేక్ చేసే కేసు కూడా అవుతుందన్న ప్రచారం నడుస్తోంది. ఇది ప్రకాశం జిల్లా ఈదుమూడికి చెందిన సంధ్యా ఆక్వా కంపెనీకి చెందినదిగా గుర్తించారు. దీనికి డైరెక్టర్‌గా కూనం హరికృష్ణ, కంపెనీ ప్రతినిధులు గిరిధర్, పూరి శ్రీనివాస కృష్ణమాచార్య శ్రీకాంత్, భరత్‌కుమార్ సీబీఐ అధికారులు విచారించారు. తాము రొయ్యల **(మిగతా 2లో )**

## రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమే ఎన్‌డీఏ లో చేరాం : చంద్రబాబు

అమరావతి మార్చ్ 22 తెలుగుదేశం పార్టీ (టీడీపీ) లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల మూడో జాబితాను శుక్రవారం విడుదల చేసింది. పార్లమెంటుకు 13 మంది, రాష్ట్ర అసెంబ్లీకి 11 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రెస్‌మీట్‌లో స్పందిస్తూ.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమే జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డీఏ)లో చేరామన్నారు. పార్లమెంట్‌లో రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా ప్రాతినిధ్యం వహించే, దాని కోసం పోరాడే అభ్యర్థులను పార్టీ బరిలోకి దింపుతోందని ఆయన పేర్కొన్నారు. లోక్‌సభకు 13 మంది టీడీపీ అభ్యర్థులు, మరో 11 మంది అసెంబ్లీ స్థానాలకు ప్రజాభిప్రాయం మేరకే అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రజల మద్దతును కోరుతూ చంద్రబాబు ఒక ట్వీట్‌ను కూడా చేశారు. తాజా జాబితాలో బోడే ప్రసాద్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వసంత కృష్ణప్రసాద్, అయితాబత్తుల ఆనందరావు వంటి అభ్యర్థులకు అవకాశం కల్పించారు.



## టీడీపీ మూడో జాబితా

విజయవాడ, మార్చి 22 తెలుగు దేశం పార్టీ తన మూడో జాబితాను విడుదల చేసింది. 11 మంది అసెంబ్లీ అభ్యర్థులు, 13 ఎంపీ స్థానాలకు సంబంధించిన జాబితాను విడుల చేసింది. ఇంకా ఐదు అసెంబ్లీ, నాలుగు పార్లమెంట్ స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. పొత్తుల్లో భాగంగా టీడీపీ 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తోంది. 17 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటికే రెండు సార్లు విడుదల చేసిన లిస్ట్‌లోపలాస– గౌతు శిరీషపాతపట్నం– మామిడి గోవింద్‌రావు,శ్రీకాకుళం– గొండు శంకర్,శృంగవరపుకోట– కోళ్ల లలితాకుమారి,కాకినాడ సిటి– వనమాడి వెంకటేశ్వరరావు,అమలాపురం– అయితాబత్తుల ఆనందరావు,పెనమలూరు– బోడె ప్రసాద్,మైలవరం– వసంత వెంకట కృష్ణప్రసాద్,నరసరావుపేట– డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు,చీరాల– మద్దలూరి మాలకొండయ్య యాదవ్,సర్వేపల్లి– సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,టీడీపీ ఎంపీ అభ్యర్థులు,శ్రీకాకుళం– రామ్మోహన్ నాయుడువిశాఖపట్నం– మాత్కుమిల్లి భరత్,అమలాపురం– గంటి హరీష్ మాధుర్,ఏలూరు– పుట్టా మహేష్ యాదవ్,విజయవాడ– కేశినేని శివనాథ్(చిన్ని),గుంటూరు– పెమ్మసాని చంద్రశేఖర్ నరసరావుపేట– లావు శ్రీ కృష్ణ దేవరాయులు,బాపట్ల– వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,చిత్తూరు– దగ్గుమళ్ల ప్రసాద్‌రావు,కర్నూలు– బస్తిపాటి నాగరాజు (పంచలింగాల నాగరాజు ),నంద్యాల– బైరెడ్డి శబరి,హిందూపురం– బీకే పార్థసారథి

# సంపాదకీయం

శనివారం 23-03-2024

## అన్ని వేళ్లు కేజ్రీ వైపే

ఢిల్లీ మద్యం పాలసీ కేసు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఇప్పటివరకు పలువురిని అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడం ఈ కేసులోనే కీలక మలుపుగా మారింది. కొద్దిరోజుల పాటు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కోల్డ్ స్టోరేజ్ లోకి వెళ్ళింది. ఇంకేముంది రాజకీయ పైరవీలతో కేసును నీరు గార్చారని.. నిందితులు మొత్తం సేఫ్ అనే వ్యాఖ్యలు వినిపించాయి. ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో కొంతమంది బెయిల్ మీద బయటకు వచ్చారు. అప్పట్లో శరత్ చంద్రారెడ్డి, మాగుంట రాఘువ, అభిషేక్, బుచ్చిబాబు వంటి వారంతా అప్రూవర్లుగా మారారని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ప్రకటించారు. వారు చెప్పిన వివరాల ఆధారంగా కవితను పద మార్లు విచారించారు. తర్వాత ఆమె సుప్రీంకోర్టుకు వెళ్లారు. నళిని చిదంబరం కేసును ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీంకోర్టు కూడా కవితకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో.. ఈడీ సైలెంట్ అయిపోయింది. ఆలోగానే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రావడం.. ఆ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడంతో ఈడీ రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ కేసును తవ్వడం మొదలుపెట్టింది. చడిచప్పుడు లేకుండా హైదరాబాద్ వచ్చింది. కవిత ఇంట్లోకి సైలెంట్ గా వెళ్లిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరించడంతో.. కవితను అరెస్టు చేసి తీసుకెళ్లింది. ఈ ఢిల్లీ లిక్కర్ కేసు విచారణకు రావాలని ఈడీ అధికారులు 9 సార్లు సమన్లు జారీ చేసినా.. ఆయన హాజరు కాలేదు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది. గురువారం సాయంత్రం కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్న ఈడీ బృందం.. ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. పదవిలో ఉండగా అరెస్టయిన తొలి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ రికార్డుల్లోకి ఎక్కారు. ఆయన అరెస్ట్‌తో ఆప్ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. అయితే, అరెస్టయినా ఆయనే ప్రభుత్వాన్ని నడుపుతారని ఆప్ ప్రకటించింది. ఈడీ అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని ఢిల్లీ హైకోర్టు నిరాకరించిన కొద్ది గంటలకే కేజ్రీవాల్‌ను ఈడీ అదుపులోకి తీసుకుంది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తొమ్మిదిసార్లు ఈడీ సమన్లు జారీచేసినా... ఆయన హాజరుకాలేదు. మనీల్యాండరింగ్ కేసులో ఇటీవల ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అయితే, తన రాజీనామాను గవర్నర్ ఆమోదించే వరకూ అరెస్ట్ మెమోపై ఆయన సంతకం చేయలేదు. అరెస్ట్‌కు ముందు ఆయన రాజీనామా చేసి.. తన వారసుడిగా చంపై సోరెన్‌కు పగ్గాలు అప్పగించారు. ఈ క్రమంలోనే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తారని.. గత కొన్ని రోజుల నుంచి ఆప్ మంత్రులు అతిషి, సౌరభ్ భరద్వాజ్ సహా పలువురు నేతలు కూడా పేర్కొంటున్నారు. అన్నట్టుగానే గురువారం రాత్రి కేజ్రీవాల్ నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారుల బృందం రెండున్నర గంటల తర్వాత ఆయనను అరెస్ట్ చేస్తున్నట్లు కేజ్రీవాల్ భార్యకు సమాచారం అందించారు. అరెస్ట్ తర్వాత ఈ ఢిల్లీ మద్యం కేసు గురించి ఈడీ అధికారులు సంచలన విషయాలు వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ విధానం 2022 రూపకల్పన చేసే సమయంలో కొందరు వ్యక్తులకు లాభం చేకూర్చేలా ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, అప్పటి డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కలిసి కుట్ర చేశారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేజ్రీవాల్‌ను కుట్రదారుగా ఈడీ అభివర్ణించింది. ఈ కేసులో సౌత్ గ్రూప్‌కు లబ్ధి చేకూర్చేలా ఢిల్లీ మద్యం పాలసీ విధానం 2022 ను రూపొందించారని ఈడీ ప్రధాన ఆరోపణ చేస్తోంది. మద్యం పాలసీ విధానంలో మార్పులు చేర్పులు చేసిన దానికి ప్రతిఫలంగా సౌత్ గ్రూప్ ఆమ్ ఆద్మీ పార్టీకి రూ.100 కోట్ల ముడుపులు ఇచ్చిందని పేర్కొంది. వాటిని 2022 గోవా అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ వినియోగించుకుందని పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారాన్ని ఈడీ అధికారులు సౌత్ లాబీగా పేర్కొంటున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ చేసిన కొందరు నిందితులు.. మరికొందరు సాక్షులు ఇచ్చిన వాంగ్మూలాల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పేరు ఉందని.. ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సందర్భంగా నోట్‌లో చేర్చారు. ఇక ఈ ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితుల్లో ఒకరైన విజయ్ నాయర్ తరచూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కార్యాలయానికి వెళ్లేవారని.. ఎక్కువ సమయం అక్కడే గడిపేవారని ఈడీ వెల్లడించింది. లిక్కర్ పాలసీ గురించి సీఎం కేజ్రీవాల్‌తో చర్చించినట్లు మద్యం వ్యాపారులకు విజయ్ నాయర్ చెప్పినట్లు ఈడీ ఆరోపణలు చేసింది. ఇందులో భాగంగానే ఇండో స్పిరిట్ యజమాని సమీర్ మహేంద్రు.. సీఎం కేజ్రీవాల్‌ను కలిసేందుకు విజయ్ నాయర్‌ని పంపినట్లు తెలిసింది. సౌత్ లాబీలో గతంలో నిందితుడిగా ఉండి ఇప్పుడు అప్రూవర్‌గా మారిన వైఎస్సార్‌సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ్.. తన తండ్రి మద్యం పాలసీ గురించి తెలుసుకోవడానికి కేజ్రీవాల్‌ని కలిసినట్లు విచారణలో చెప్పినట్లు తెలిసింది. ఇక మరో ఆప్ కీలక నేత, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా మాజీ సెక్రటరీ సీ అరవింద్ ఈడీకి డిసెంబర్ 2022 లో సంబంధించిన డ్రాఫ్ట్‌ను తాను పొందినట్లు అరవింద్ తెలిపారు. సిసోడియా ఫోన్ చేసి తనను సీఎం కేజ్రీవాల్ ఇంటికి వెళ్లమని చెప్పారని.. అయితే ఆ సమయంలో ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ కూడా అక్కడే ఉన్నారని.. ఆ సమయంలో తాను డాక్యుమెంట్ కూడా చూశానని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి...

**సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి..**
**మంత్రాలయం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగరేద్దాం..**
**కంబదహాళ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి..**





ఎమ్మిగనూరు ప్రతినిధి. అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గం నీలకంఠాపురంలో కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డిని మంత్రాలయం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి శుక్రవారం కలిశారు. మంత్రాలయం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ గురించి ఆరా తీశారు.. మంత్రాలయం నియోజకవర్గం లో ఎలాగైనా ఈసారి కాంగ్రెస్ పార్టీ గెలవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యేటట్లు చేయాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈసారి మంత్రాలయం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ఆయన అన్నారు.. ఆయన వెంట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రయోగశాలను తెరిపించండి..





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- మార్చి 22 ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు తనిఖీలలో భాగంగా లోన్ పట్టణమునందు జిల్లా నీటి నాణ్యత ప్రయోగశాలను గత కొంత కాలం నుండి బంద్ చేయడం జరిగినది జిల్లా నలుమూలల నుండి బోర్లు వేసుకున్న ప్రజలు రైతులు నీటి నాణ్యతను ప్రయోగశాల ద్వారా తనిఖీలు చేయించుకున్న తర్వాత వాటిని వినియోగించుకుంటారు డోన్ పట్టణమునందు కొత్తపేట ప్రాంతంలో జిల్లా నీటి నాణ్యత పర్యవేక్షణ ప్రయోగశాల చాలా రోజుల నుండి తాళాలు వేసిఉన్నారు ఆ ఆఫీస్ వేరే చోటికి ఏమైనా మార్చారా ఆ విషయము చాలామందికి తెలియదు చాలామంది గ్రామీణ ప్రాంతాల నుండి నీటి నాణ్యత పరిశోధనకు ప్రయోగశాలకు వచ్చి వేయాప్రాయాసాలతో తిరిగిపోతున్నారు ఆఫీస్ ఎక్కడికైనా మార్చి ఉంటే బోర్డు కూడా ఏదీ లేదు గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీ అధికారులు జిల్లా పంచాయతీ అధికారులు పర్యవేక్షణ లేనందు వల్ల నీటి ట్యాంకులు చాలా కాలము నుండి శుభ్రపరచుట లేదు అదే విధంగా డోన్ రైల్వే స్టేషన్ నందు మరియు కొత్త బస్టాండ్ నందు నీటి ట్యాంకులు చాలా రోజుల నుండి శుభ్రం చేయునందువలన వినియోగదారులైన ప్రయాణికులుకలుషిత నీరును తాగి అనారోగ్యానికి గురవుతున్నారు గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో నీటి ట్యాంకులు శుభ్రం చేయునందువలన నీరు కలుషితమై అనారోగ్యానికి గురవుతున్నారు కావున వెంటనే డోన్ పట్టణమునందు ఉన్న నీటి కాలుష్య నివారణ తనిఖీ కేంద్రము వెంటనే తెరిపించాలని లేదా ఆఫీసు చిరునామా మార్చి ఉంటే ఆ విషయమును వినియోగదారులకు ప్రజలకు తెలియజేస్తారని జిల్లా కలెక్టర్ ని జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు పత్రికా విలేకరుల సమావేశం నందు కోరారు ఈ కార్యక్రమానికి వినియోగదారుల రక్షణ సంఘం గౌరవాధ్యక్షులు ఊటకొండ చిన్న మద్దయ్య స్వామి పాల్గొన్నారు

# ఏపీలో డ్రగ్స్ కలకలం

(మొదటి పేజీ తరువాయి....)

ఆహార తయారీకి మొదటి సారిగా దీన్ని తీసుకొచ్చామని అందులో ఏమి ఉందో కూడా తెలియదని చెప్పుకొచ్చారు. ఇది వైసీపీ నేతల పనిగా టీడీపీ ఆరోపణలుగంజాయి నుంచి ఇతర డ్రగ్స్ వరకు అన్ని వ్యాపారాల్లో వైసీపీ లీడర్లు పండిపోయారని టీడీపీ ఆరోపిస్తోంది. ఇప్పుడు దొరికిన కంటైనర్ కూడా వారిదేనంటోంది. బ్రెజిల్ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి వ్యాపారం చేస్తున్నారని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని ఇప్పుడు దొంగలు దొరికారని లోకేష్ ట్వీట్ చేశారు. మరో ట్వీట్‌లో లోకేష్ ఏమన్నారంటే..”ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ ముఠా పాపాల పుట్ట ఒక్కొక్కటిగా బద్దలవుతోంది. ఇక ఎలాగూ అధికారంలోకి రావడం అసాధ్యమని తేలిపోవడంతో ఆఖరి గడియల్లో వైసిపి చీకటి మాఫియాలు జాక్ పాట్‌లు కొట్టే పనిలో నిమగ్నమయ్యాయి. విశాఖ తీరంలో బ్రెజిల్ నుంచి తరలిస్తున్న 25వేల కిలోల డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్త నన్ను కలవరానికి గురిచేసింది. విశాఖలోని ఓ ప్రైవేట్ కంపెనీ పేరుతో ఈ డ్రగ్స్ దిగుమతి చేసుకున్నాయంటే జె-గ్యాంగ్ ఎంత బరితెగిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఈ భారీ డ్రగ్స్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్ నూటికి నూరుపాళ్లు తాడేపల్లి ప్యాలెస్. గతంలో కాకినాడ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి బినామీకి చెందిన ఓ డబ్బా కంపెనీ (ఆషీ ట్రేడింగ్ కంపెనీ, విజయవాడ) పేరుతో వచ్చిన 21వేల కోట్ల విలువైన డ్రగ్స్ ను ముంద్రా పోర్టులో స్వాధీనం చేసుకోగా, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాడేపల్లి ప్యాలెస్ కనుసన్నల్లోనే డ్రగ్స్, గంజాయి మాఫియాలు చెలరేగిపోతున్నాయని తెలుగుదేశం పార్టీ ఎప్పటినుంచో ఆందోళన చేస్తూ వస్తోంది. ఈ చీకటి వ్యవహారాలను బయటపెట్టామన్న అక్కసుతోనే గతంలో వైసిపి మూకలు టిడిపి కేంద్ర కార్యాలయంపై కూడా దాడికి తెగబడ్డాయి. విశాఖను రాజధాని చేయడం దేవుడెరుగు ... డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చావు కదా జగన్?! “ అంటు ప్రశ్నించారు. చంద్రబాబు స్పందిస్తూ... విశాఖ పోర్టులో 25000 కిలోల డ్రగ్స్‌ని సీబీఐ స్వాధీనం చేసుకుందని తెలిసి షాక్‌కి గురయ్యాను. వారికి ంఖ పోలీసు లు, పోర్ట్ ఉద్యోగులు సహకరించకపోవడం ఆశ్చర్యం కలిగించింది. ఇంత భారీ స్థాయిలో డ్రగ్స్ ఏపికి చేరడం చాలా ఆనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల టైంలో డ్రగ్స్‌తో ఏం చేస్తారో?. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ డ్రగ్స్ క్యాపిటల్‌గా మారిపోయిందని, యువత భవిష్యత్తు తీవ్ర ప్రమాదంలో పడుతుందనే నా భయాన్ని ఇది ధృవీకరిస్తోంది. ఈ విపత్తుకు కారణమైన వారిని పటుకుని శిక్షించాల్సిన ఆసన్నమైంది.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి....)

నగదు బదిలీ జరిగిందని వివరించారు. సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ది చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజీవ్రాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజీవ్రాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజీవ్రాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజీవ్రాల్ కింగ్‌పిన్. దిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలుకు 'సౌత్ గ్రూప్' సంస్థ నుంచి రూ.కోట్ల ముడుపులు అందుకున్నారు. పంజాబ్ ఎన్నికల కోసం ఆ సంస్థకు చెందిన కొందరు నిందితుల నుంచి రూ.100 కోట్లు డిమాండ్ చేశారు. రూ.45 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఉపయోగించారు.

# విశాఖ డ్రగ్స్.. చంద్రబాబు, లోకేష్‌లపై విచారణ జరపాలి

**టీడీపీ నేతల కుటుంబ సభ్యుల పాత్రపై**
**సీఈవోకు వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు**



విజయవాడ: ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను వైఎస్సార్‌సీపీ నేతలు కలిశారు. సీఈవోతో పేర్ని నాని, లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు, మనోహర్ రెడ్డి, నారాయణ మూర్తి భేటీ అయ్యారు. వైజాగ్ డ్రగ్ రాకెట్‌లో చంద్రబాబు, లోకేష్, పురందేశ్వరి, టీడీపీ నేతల కుటుంబ సభ్యుల పాత్రపై ఫిర్యాదు చేశారు. ఎన్నికల్లో అసాంఘిక శక్తులను ప్రోత్సహించడానికి టీడీపీ నేతలు ఈ డ్రగ్స్‌ని తెప్పించే ప్రయత్నం చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చంద్రబాబు అవాస్తవాలతో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేసిన ట్వీట్‌పైన చర్యలు తీసుకోవాలని సీఈవోకి ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. లోతుగా విచారణ జరపాలని సీఈవోకు ఫిర్యాదు చేశామని.. విచారణ జరిపి వీటిని అరికట్టాలని కోరామని మాజీ మంత్రి పేర్ని నాని తెలిపారు. విశాఖ సంఘటనతో భారతదేశం ఉలిక్కిపడింది. 25 వేల కిలోల మత్తు పదార్థాలను సీబీఐ పట్టుకుంది. ఆ డ్రగ్స్ లావాదేవీలు జరిపిన సంస్థలు ఎవరో తెలకుండానే చంద్రబాబు మా పార్టీ పై విషం చిమ్మాడు. సీబీఐ నోరు విప్పకుండానే చంద్రబాబు బయటకొచ్చాడు. చంద్రబాబు మరిది, వదినకి చుట్టాలే డ్రగ్స్ వ్యవహారంలో ఉన్నారు. చంద్రబాబు వదిన చుట్టాలు, పిల్లలే ఈ కంపెనీతో సంబంధాలు ఉన్నవాళ్లే. చంద్రబాబు ఓటు కోసం డ్రగ్స్ పంచేందుకు తెచ్చారేమో అన్న అనుమానం ఉంది. దీనిలో చంద్రబాబు, లోకేష్‌లపై విచారణ జరపాలని కోరాం” అని పేర్ని నాని పేర్కొన్నారు.”గతంలో ఐదేళ్ల కిందట సింగపూర్ మంత్రిని తెచ్చాడు. ఆ సింగపూర్ మంత్రి జైల్లో ఉన్నాడు. చంద్రబాబుకి ఇతర దేశాల్లోని మాఫియాలతో అంటకాగిన చరిత్ర ఉంది. చంద్రబాబు రాజకీయాల కోసం ఎంతకైనా దిగజారిపోతాడు. ఓట్ల కోసం టీడీపీ డ్రగ్స్ పంచకుండా అడ్డుకోవాలని ఈసీని కోరాం. దీనిపై చర్యలు తీసుకుంటామని సీఈఓ చెప్పారు. చంద్రబాబు ట్వీట్‌పై కూడా ఫిర్యాదు చేసాం. తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఈసీ నిబంధనలు ఉన్నాయి. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. ప్రలోభ పెట్టేందుకు చెక్కులు పంచిపెట్టారు. దాని మీద ఏం చర్యలు తీసుకున్నారో కోరాం. దానిపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తామని అన్నారు. ఈనాడు పత్రికపై విషంతో వార్తలు రాశారు. ఈనాడు నిరాధార ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాం” అని పేర్ని నాని తెలిపారు.

# బెజవాడలో అన్నదమ్ముల సవాల్



విజయవాడ, మార్చి 22, ఇంటి పేరు కేశినేని.. కాని కసినేని అని మార్చుకుంటే బెటర్‌గా ఉంటుందేమో.. అన్నదమ్ముల మధ్య ఆస్తి వివాదాలు మాత్రమే కాదు రాజకీయ విభేదాలు కూడా తీవ్రంగా ఉంటాయని ఈ బెజవాడ బ్రదర్స్ ను చూస్తేనే అర్థమవుతుంది. ఇద్దరూ ఒకే పార్టీలో మొన్నటి వరకూ ఉన్నారు. కానీ ఇప్పుడు వేర్వేరు పార్టీల నుంచి ప్రత్యర్థులుగా బ్రదర్స్ బరిలోకి దిగుతున్నారు. వారే కేశినేని బ్రదర్స్. కేశినేని నాని... కేశినేని చిన్ని.. ఈ ఇద్దరు పేర్లు వేర్లు వేరయినా బెజవాడలో ఫేమస్ గా వినిపించే పేర్లు మాత్రం ఇవే. ఇద్దరూ మొన్నటి వరకూ తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. కానీ నేడు ఒకరు వైసీపీ అభ్యర్థిగా, మరొకరు టీడీపీ అభ్యర్థిగా విజయవాడ పార్లమెంటు బరిలో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకుంటున్నారు. కేశినేని ట్రావెల్స్ అంటే రెండు రాష్ట్రాల ప్రజలకు తెలుసు. ఇప్పుడు అనేక ట్రావెల్స్ సంస్థలు వచ్చాయి. కానీ 1990వ దశకం నుంచే కేశినేని ట్రావెల్స్ అంటే అందరికీ సుపరిచితమే. ఏసీ బస్సుల నుంచి స్లీపర్ కోచ్ ల వరకూ తొలుత ప్రవేశపెట్టి బెజవాడ మార్క్ ఇదీ అని ట్రాన్స్‌పోర్టు రంగంలోనూ వీళ్లు సత్తా చాటారు. అయితే ఆ వ్యాపారాన్ని చేస్తూనే కేశినేని నాని తొలుత ప్రజారాజ్యం ఆ తర్వాత టీడీపీలోకి వచ్చారు. 2014, 2019 ఎన్నికల్లో వరసగా రెండుసార్లు విజయవాడ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడు స్థానాలు మాత్రమే టీడీపీ గెలిస్తే అందులో విజయవాడ పార్లమెంటు మాత్రం ఒకటిగా నిలబెట్టింది కేశినేని నాని.. కేశినేని చిన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ హైదరాబాద్ లో రెండు చేతులా బాగానే సంపాదించారంటారు. ఆయన పేరు 2021 తర్వాతనే బెజవాడ రాజకీయాల్లో వినిపించింది. అప్పుడే కేశినేని నాని స్థానంలో ఆయన సోదరుడు చిన్నికి టీడీపీ టిక్కెట్ ను 2024 లో ఇస్తున్నారన్నది కన్ఫర్మ్ అయింది. అప్పటి నుంచి విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో కేశినేని నానికి వ్యతిరేకంగా ఉండేవారిని కూడగట్టి నారా లోకేష్‌కు దగ్గరై పార్టీలో పాతుకు పోయారు. చివరకు పార్టీ ఆయన వైపే మొగ్గు చూపింది. దీంతో కేశినేని నాని టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరి విజయవాడ టిక్కెట్‌ను సాధించుకున్నారు. తనను ఓడించాలంటే చంద్రబాబు కూడా సరిపోడన్న ధీమాలో కేశినేని నాని ఉన్నారు.కేశినేని చిన్ని పేరును ఇంకా టీడీపీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ ఆయనే అభ్యర్థి. సో.. ఇద్దరు అన్నదమ్ముల మధ్య యుద్ధం మాత్రం ఈసారి ఆసక్తికరంగా సాగనుంది. పదేళ్లు పార్లమెంటు సభ్యుడిగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తనకంటూ ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్న కేశినేని నానికి వైసీపీ ఓటు బ్యాంకు అదనపు బలంగా మారనుంది. అదే సమయంలో విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉండటంతో పాటు జనసేన, మొత్తం మీద ఇద్దరు బెజవాడ బ్రదర్స్ మధ్య పోటీ మాత్రం రాష్ట్రంలోనే ఆసక్తికరంగా మారింది. ఎవరు గెలుస్తారన్న దానిపై తీవ్రస్థాయిలో బెట్టింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయంటున్నారు.

# మంత్రాలయంలో టిక్కెట్ ఫైట్

కర్నూలు, మార్చి 22 ధ్యాత్మికానికి కేంద్రమైన రాఘవేంద్ర స్వామి సన్నిధిలో రాజకీయం రంజుగా మారుతుంది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గత రెండు సార్లు పోటీ చేసిన తిక్కారెడ్డికి కాకుండా ఈ సారి రాఘవేంద్రరెడ్డికి టిక్కెట్ కేటాయించారు. పేరులో రెడ్డి ఉన్నప్పటికీ రాఘవేంద్రరెడ్డి బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు. తిక్కారెడ్డి తనకు అవకాశం కల్పించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. టిక్కెట్ ఇవ్వకపోయినా పోటీ చేస్తానంటున్నారు. తెలుగుదేశం పార్టీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జిగా తిక్కారెడ్డి ఉండేవారు. తిక్కా రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం 2014, 2019 ఎన్నికల్లో అవకాశం కల్పించినప్పటికీ రెండుసార్లు ఓటమి చవిచూశారు. మంత్రాలయం నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గం ఎక్కువ ఉన్నారు. అయినప్పటికీ మంత్రాలయం కూటమి అభ్యర్థిగా తిక్కారెడ్డికే అవకాశం కల్పిస్తుందని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తిక్కారెడ్డి అనుచరులు భావించారు. మొదటి నుంచి టిడిపి అధిష్టానం మాత్రం ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గం నుంచి బీసీలకు అవకాశం ఇవ్వాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఎమ్మిగనూరు నుంచి జయనాగేశ్వరరెడ్డికే అవకాశం కల్పించడంతో మంత్రాలయంలో రాఘవేంద్రరెడ్డికి అవకాశం ఇచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రెండవ జాబితాలో తిక్కా రెడ్డి బదులు మంత్రాలయం నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన రాఘవేంద్ర రెడ్డి పేరు ప్రకటించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కసారిగా తిక్కారెడ్డి అనుచర వర్గం ఆందోళనకు దిగారు. మరొకక్క రాఘవేంద్ర రెడ్డి టీడీపీ నుంచి మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తుండగా వైసీపీ నుంచి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పోటీ చేయనున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే తిక్కా రెడ్డి వర్గం రాఘవేంద్ర రెడ్డి కి సపోర్ట్ చేసే పరిస్థితి కనిపించడం లేదు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి అధినేతలు నియోజకవర్గాల్లో ఏర్పడిన విభేదాలను ఎలా చెక్ పెడతారో అని జిల్లా నేతలు నియోజకవర్గ ప్రజలు పార్టీకి కష్టపడిన వారి పేర్లు ప్రకటించకుండా కొత్తగా పార్టీల్లో చేరిన వ్యక్తులకు సీటు కేటాయించడంపై తిక్కు రెడ్డి వర్గం సోషల్ మీడియాలో వేదికగా చేసుకుని పార్టీ అధినాయకత్వంపై మండిపడుతున్నారు. 20 సంవత్సరాలుగా పార్టీని నమ్ముకుని కష్టపడిన టికెట్ రాకపోవడంతో తన భవిష్యత్ కార్యచరణ కోసం ఇప్పటికే కార్యకర్తలతో ఆయా మండలాల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. కార్య కర్తలు నుండి పార్టీ కన్నా నాయకుడే ముఖ్యమని అంటున్నప్పటికి టికెట్ రాకపోతే మంత్రాలయం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పార్టీ హైకమాండ్ తిక్కారెడ్డిని బుజ్జగించి రాఘవేంద్రరెడ్డి విజయానికి పని చేసేలా చేయకపోతే సమస్యలు వస్తాయని ఆ పార్టీలు నేతలు ఆందోళన చెందుతున్నారు.

# కోట్ల కుటుంబానికి సీటు దక్కేనా

కర్నూలు, మార్చి 22 కర్నూలు జిల్లా రాజకీయాలలో ఆ కుటుంబానికి మూడు దశాబ్దాలుగా రాజకీయంగా తిరుగులేదు. ఆ కుటుంబానికి ప్రస్తుత ఎన్నికల్లో టికెట్ కష్టాలు ఎదురవుతున్నాయా అంటే అవుననే చెప్పాలి... ఇంతకీ ఆ ఫ్యామిలీ ఏది.. టికెట్ కోసం అంతగా శ్రమ పడాల్సిన నేత ఎవరు అనేది స్టోరీలో తెలుసుకుందాం. కర్నూలు జిల్లా రాజకీయాలు కోట్ల కుటుంబం కు ప్రత్యేకమైన స్థానం ఉంది. గత కాలంలో కాంగ్రెస్ పార్టీలో మూడు దశాబ్దాలకు పైగా రాజకీయంలో తిరుగులేకుండా ఉండేవారు. ప్రస్తుతం వారికి టికెట్ కష్టాలు ఎదురవుతున్నాయి. 2019 ఎన్నికల ముందు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆయన భార్య కోట్ల సుజాతమ్మ టిడిపి కండువా కప్పుకున్నారు. 2019 ఎన్నికల్లో కర్నూలు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి పోటీ చేసి వైసీపీ అభ్యర్థి సంజీవ్ కుమార్ చేతిలో ఓటమి చవిచూశారు. ఆయన భార్య కోట్ల సుజాతమ్మ ఆలూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా 2019 ఎన్నికల్లో బలిలో నిలిచారు. తన సమీప ప్రత్యర్థి వైసిపి పార్టీకి చెందిన గుమ్మనూరు జయరాం చేతిలో ఓటమిని చూశారు. అయినప్పటికీ కోట్ల సుజాతమ్మ ఎక్కడ నిరాశ చెందకుండా ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జిగా కొనసాగుతూ నియోజకవర్గంలోని టిడిపి నేతలకు కార్యకర్తలకు అండగా నిలుస్తూ వచ్చారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేపట్టిన కార్యక్రమాల్లో తన వంతుగా కృషి చేస్తూ నియోజకవర్గంలోని తెలుగుదేశం క్యాడర్ లో నూతన ఉత్సాహాన్ని నింపుతూ ముందుకు సాగింది. వైసిపి అభ్యర్థిగా గెలిచిన గుమ్మనూరు జయరాం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా అవకాశం కల్పించారు. అయితే మంత్రి గుమ్మనూరు జయరామ్ ను ఎదుర్కొంటూ ఆలూరు నియోజకవర్గం లో పార్టీని కాపాడుకుంటూ వస్తున్నారు. ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్ కూడా రావడంతో దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 80% పైగా ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు ఇందులో ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న కోట్ల సుజాతమ్మ పేరు ఇప్పటికీ ప్రకటించకపోవడంతో నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నేతలు ఆందోళన చెందుతున్నారు. ఒకే కుటుంబానికి ఒక టికెట్ అనే పాలసీ ఉండడంతో కోట్ల కుటుంబానికి రెండో టికెట్ దక్కుతుందా లేదా అని మరో గంధన గోళం కూడా నెలకొంది. ఆలూరు నియోజకవర్గంలో ప్రధాన ప్రత్యర్థి గా ఉన్న వైసీపీ నేత గుమ్మనూరు జయరాం ప్రస్తుతం చంద్రబాబు సమక్షంలో టిడిపిలోకి చేరారు. అయితే గుమ్మనూరు జయరాం ఆలూరు నియోజకవర్గం టిడిపి టికెట్ కాకుండా గుంతకల్లు టిడిపి టికెట్‌ను ఆశిస్తూ ఉండడంతో ఆలూరు నియోజకవర్గం లో వైసీపీ పార్టీ నేతలు కూడా ఈ సారి టిడిపికి సపోర్ట్ చేసే పరిస్థితి కనిపిస్తుంది. దీంతో టికెట్ సాధించుకుంటే విజయం ఈజీగా సాధించవచ్చు అని ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలానికి చెందిన టిడిపి నేత వైకుంఠం మల్లికార్జున చౌదరి, టిడిపి అభ్యర్థిగా 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన వీరభద్ర గౌడ్ కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటికీ ఇంకా ఆలూరు నియోజకవర్గం టికెట్ పై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో నియోజకవర్గం టిడిపి నేతలు అంతర్మధనంలో పడ్డారు. మెజారిటీ టిడిపి నేతలు కోట్ల సుజాతమ్మకు టికెట్ కేటాయిస్తేనే విజయం సాధిస్తుందని చంద్రబాబు ముందు కుండ బద్దలు కొట్టినట్లు చెప్పి వచ్చినట్లు తెలుస్తోంది. కోట్ల సుజాతమ్మను కాదని టికెట్ వేరే వాళ్ళకి ఇస్తే నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ మరో రెండు దశాబ్దాలు పట్టు కోల్పోవాల్సి ఉంటుందని వారు అధినేత ముందు వెల్లడించినట్లు సమాచారం. దీంతో అధినేత ఆలూరు అభ్యర్థిగా కోట్ల సుజాత అమ్మకు అవకాశం కల్పిస్తారా లేక వేరొకరికి అవకాశం కల్పిస్తారా అన్నది మరొక రెండు మూడు రోజుల్లో తేలిపోనుంది.

# జూన్ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు

తిరుమల, మార్చి 22 జూన్ నెల శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటాను విడుదల చేసింది తిరుమల తిరుపతి దేవస్థానం. తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం జూన్ నెలకు సంబంధించి ఆన్‌లైన్ కోటాను టీటీడీ విడుదల చేసింది. ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జిత సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. జూన్ 19 నుంచి జూన్ 21వ తేదీ వరకు జరగనున్న జ్యేష్టాభిషేకం ఉత్సవంలో పాల్గొనేందుకు టికెట్లను ఇవాళ ఉదయం 10 గంటలకు టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే.. విడుదల చేసిన నిమిషాల్లోనే టికెట్లు మొత్తం అయిపోయాయి. వెబ్‌సైట్ ఓపెన్ చేసిన వారికి కోటా ఫుల్ అని కనిపిస్తోంది. 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి వర్చువల్ సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా టికెట్లు, దర్శన టికెట్ల కోటా టీటీడీ విడుదల చేయనుంది. ఈనెల 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు విడుదల చేయనుంది టీటీడీ. అలాగే... 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల కోసం దర్శనం, గదుల కోటా విడుదల చేస్తారు. 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనుంది తిరుమల తిరుపతి దేవస్థానం. 25న ఉదయం 10గంటలకు 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టకెట్లను భక్తులకు అందుబాటులో ఉంచనుంది టీటీడీ (ఋఅ). 25న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను విడుదల చేయనుంది. మార్చి 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతిలోని శ్రీవారి సేవ కోటాను.. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను.. మధ్యాహ్నం 1 గంటలకు పరకామణి సేవ కోటాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. భక్తులు ద్వారా శ్రీవారి ఆర్జిత సేవలు, దర్శనం టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# కళ తప్పినట్టేనా...

శ్రీకాకుళం, మార్చి 22 సీనియర్ నేత కళా వెంకట్రావుకు పొమ్మనలేక పొగ పెడుతున్నారా? ఆయన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టారా? జిల్లాలో సీనియర్లకు టికెట్లు ఇచ్చి.. కళాకు ఇవ్వక పోవడానికి కారణం ఏంటి? కళా ఆశిస్తున్న స్థానం విషయంలో బిజెపి పట్టుబడుతోందా? అందుకే చంద్రబాబు పెండింగ్ లో పెట్టారా? ఇలా రకరకాలుగా చర్చ నడుస్తోంది. ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీ రెండు జాబితాలను ప్రకటించింది. తొలి జాబితాలో 94 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. రెండో జాబితాలో మరో 34 మందిని ప్రకటించింది. ఈ లెక్కన 128 మందిని ప్రకటించినట్టు అయింది. తెలుగుదేశం పార్టీకి మిగిలింది కేవలం 16 స్థానాలు మాత్రమే. దీంతో ఫైనల్ జాబితాలోనైనా కళా వెంకట్రావుకు చోటు దక్కుతుందా? లేదా? అన్న అనుమానాలు ఉన్నాయి.ఎచ్చెర్ల టికెట్ కచ్చితంగా కళా వెంకట్రావుకు దక్కుతుందని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు. ఎన్నో రకాల వ్యూహాలు తెరపైకి రావడం వల్లే కళా వెంకట్రావు పేరు ప్రకటించలేదని.. విజయనగరం పార్లమెంట్ స్థానంతో పాటు కొన్ని అసెంబ్లీ సీట్లు ముడిపడి ఉండడం వల్లే కళా పేరు ప్రకటించలేదని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీలో కళా వెంకట్రావు సీనియర్. పొలిట్ బ్యూరో సభ్యుడు కూడా. తూర్పు కాపు సామాజిక వర్గంలో పట్టున్న నాయకుడు కూడా.2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరఫున ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి తొలిసారిగా కళా వెంకట్రావు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓటమి తప్పలేదు. దీంతో తెలుగుదేశం పార్టీలో చేరి 2014 ఎన్నికల్లో మరోసారి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు తో పాటు మంత్రి పదవిని దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మరోసారి పోటీ చేయాలని భావించినా.. తొలి రెండు జాబితాల్లో మాత్రం ఆయనకు చోటు దక్కలేదు. పార్టీలో సీనియర్ అయినా కళాకు ఇదొక అవమానకర పరిణామం.ఎచ్చెర్ల నియోజకవర్గంలో సొంత పార్టీలోనే కళా వెంకట్రావు అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. ఈయన నాయకత్వాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ చౌదరి ధనలక్ష్మి, బాబ్జి దంపతులు వ్యతిరేకిస్తున్నారు. మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కలిశెట్టి అప్పలనాయుడు సైతం టికెట్ను ఆశిస్తున్నారు. దీంతోపార్టీ సర్వేలో కళా వెంకట్రావు వెనుకబడ్డారన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కారణం తోనే కళా వెంకట్రావు పేరు ప్రకటించలేదని తెలుస్తోంది. ముఖ్యంగా విజయనగరం ఎంపీ స్థానంతో పాటు చీపురుపల్లి అసెంబ్లీ స్థానం నుంచి కళాతో పోటీ చేయించాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే కళా వెంకట్రావు మాత్రం ఎచ్చెర్ల అసెంబ్లీ సీటును అడుగుతున్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఎచ్చెర్ల అసెంబ్లీ స్థానాన్ని బిజెపి సైతం ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇక్కడ బిజెపికి నడికుదిటి ఈశ్వరరావు రూపంలో బలమైన నాయకుడు ఉన్నాడు.పూర్వాశ్రమంలో ఈయన టిడిపికి చెందిన వారే. పైగా కళా వెంకట్రావుకు శిష్యుడు కూడా. ఆర్థికంగా బలమైన నేత. గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన తరువాత.. బిజెపిలో చేరారు. బిజెపి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గౌరవప్రదమైన స్థానాలు దక్కించుకోవడంలో ఎన్ఈఆర్ కృషి ఉంది. ప్రస్తుతం ఆయన విజయనగరం జిల్లా బిజెపి అధ్యక్షుడిగా ఉన్నారు. రాష్ట్ర నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అటు కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో.. ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కళా వెంకట్రావును తప్పించి విజయనగరం పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయిస్తారని ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే అదే పార్లమెంట్ స్థానం పరిధిలోని ఎచ్చెర్ల నుంచి బిజెపి అభ్యర్థిగా నడికుదిటి ఈశ్వరరావు బరిలో దిగడం ఖాయంగా తెలుస్తోంది.

# ఎన్నికల బరిలో సీఎంల వారసులు

విజయవాడ, మార్చి 22 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదల కానుండగా...అదే రోజు నుంచి నామినేషన్ల పర్వం షురూ కానుంది. మే 13న పోలింగ్ జరగనుండగా...జూన్ 4వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు దేశవ్యాప్తంగా పార్లమెంట్‌కు ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం ఏడు విడతల్లో 543పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరుగుతోంది.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి పలు నియోజకవర్గాల్లో ఆసక్తికర పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఏకంగా ఆరుగురు మాజీ ముఖ్యమంత్రుల తనయులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. మరో ఇద్దరు వారసులు లోక్ సభకు పోటీ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల చరిత్రలో...అందులోనూ ఆంధ్రప్రదేశ్‌లో ఒకేసారి ఎనిమిది ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే తొలిసారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి అరుదైన సంఘటన ఎప్పుడు జరగలేదు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు సార్వత్రిక ఎన్నికలు చరిత్రలో నిలిచిపోనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలతోపాటు పార్లమెంట్ కు పోటీ చేస్తున్న వారసులంతా...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రులుగా పని చేసేవారే ఉన్నారు. ఎన్టీఆర్ మూడు సార్లు, చంద్రబాబునాయుడు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండు సార్లు చొప్పున...ఉమ్మడి ఏపీ సీఎంలుగా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన ఎన్టీఆర్ వారసులు నందమూరి బాలక్రిష్ణ , దగ్గుబాటి పురందేశ్వరి ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. బాలక్రిష్ణ హిందూపురం అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రెండుసార్లు విజయం సాధించారు. అటు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురంధేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. 2004, 2009 ఎన్నికల్లో లోక్ సభకు ఎన్నికైన పురందేశ్వరి...కేంద్ర మంత్రిగానూ పని చేశారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేశ్ మరోసారి మంగళగిరి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ బరిలో నిలుస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఆళ్ల రామక్రిష్ణారెడ్డి చేతిలో ఓటమి పాలయినా...మరోసారి అదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. టీడీపీ హయాంలో లోకేశ్ మంత్రిగానూ పని చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసులు...వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల రెడ్డి...ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో పులివెందుల నుంచిచేసిన గెలుపొందిన జగన్మోహన్ రెడ్డి...విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2014, 2019 ఎన్నికల్లో గెలిచిన జగన్... మరోసారి అక్కడి నుంచి పోటీ చేయనున్నారు. మరోవైపు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి...కడప పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు మార్గం సుగమం చేసుకుంటున్నారు. షర్మిల రెడ్డి తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారు. మరోవైపు మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలిచారు. ఉమ్మడి ఏపీకి రెండు సార్లు కాంగ్రెస్ తరపున ముఖ్యమంత్రిగా పని చేసిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి తనయుడే జయసూర్యప్రకాశ్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆయన రైల్వే శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. గతంలో ఎంపీగా పని చేసిన ఆయన ఈ సారి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. 1992లో ఏపీ సీఎంగా పని చేసిన నేదురుమల్లి జనార్దన్ రెడ్డి తనయుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి...నెల్లూరు జిల్లా ఆత్మకూరు అసెంబ్లీ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు తనయుడు నాదెండ్ల మనోహర్...గుంటూరు జిల్లా తెనాలి నుంచి జనసేన తరపున బరిలోకి దిగుతున్నారు. నాదెండ్ల మనోహర్...2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు స్పీకర్ గానూ పని చేసిన అనుభవం ఉంది.

## ధర్మవరంలో మూడు ముక్కలాట

అనంతపురం, మార్చి 22 శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం టికెట్‌పై మూడు ముక్కలాట కొనసాగుతోంది. ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ తమకు ఇవ్వాలంటే తమకు ఇవ్వాలని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ సీటు ఏ పార్టీకి దక్కుతుందనే సస్పెన్స్ కంటిన్యు అవుతోంది. పొత్తులో భాగంగా ధర్మవరం సీటును బీజేపీకి ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జనసేన నాయకులు రోడ్డెక్కారు.ధర్మవరం టికెట్ తమకే కేటాయించాలన్న డిమాండ్‌తో జనసేన నేతలు బుధవారం ధర్మవరం పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. బీజేపీకి టికెట్ కేటాయిస్తే సహకరించబోమని జనసేన నాయకులు అంటున్నారు. జనసేన పార్టీ కోసం కష్టపడే వారికి, జనానికి అండగా ఉండే వారికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన టికెట్ ఆశిస్తున్నారు.

## పిఠాపురం.. మంత్రులకు కీలక బాధ్యతలు

కాకినాడ, మార్చి 22 పిఠాపురంపై సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. సీఎం జగన్ తో ముద్రగడ పద్మనాభం, వంగా గీత భేటీ అయ్యారు. సీఎం జగన్ సమక్షంలో పిఠాపురంలోని పలువురు నేతలు వైసీపీలో చేరారు. ఇప్పటికే పిఠాపురంపై ఫోకస్ పెట్టాలని మంత్రులను ఆదేశించారు సీఎం జగన్. పిఠాపురంలో మండలాల వారీగా నేతలకు బాధ్యతలు అప్పగించారు. పిఠాపురం నుంచి జనసేనాని పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో.. వైసీపీ ఆ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.పవన్ కల్యాణ్ పై విజయం సాధించాలని వైసీపీ టార్గెట్ గా పెట్టుకుంది. వంగా గీతకు పూర్తి స్థాయిలో మద్దతించేందుకు కీలక నేతలు అందరికీ సీఎం జగన్ బాధ్యతలు అప్పగించారు.పిఠాపురం ఇంఛార్జిగా మిథున్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిన సీఎం జగన్.. ఇక మండలాల వారీగా కూడా ముగ్గురు నేతలకు కీలక బాధ్యతలు ఇచ్చారు.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి శ్రేణులు..





ఎమ్మిగనూరు మార్చి 22 విభారె న్యూస్...శుక్రవారం రోజు ఎమ్మిగనూరు మండలంలోని సొగనూరు గ్రామానికి చెందిన వై యస్ ఆర్ పార్టీ నాయకులు అనుమంతు, మారయ్య, రాజు, పప్పు రాముడు, రాముడు, రంగన్న, బషీర్, వెంకటేష్,నరసప్ప,చాకలి నరసింహులు, చాకలి వీరేశ్, రామలింగడు మరియు వారి అనుచరులు సుమారు 100 మంది ఎమ్మిగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎం ఎల్ ఏ అభ్యర్థి డా బి వి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో సొగనూరు గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పిచ్చి తుగ్లక్ ఎలా ఉండే వాడో కేవలం పుస్తకాలలో మాత్రమే చదివి తెలుసుకున్నామని కానీ ఇప్పుడు పిచ్చితుగ్లక్ పాలన ఎలా ఉందొ జగన్మోహన్ రెడ్డి రూపంలో కళ్లారా చూశామని పేర్కొన్నారు. 2019 ఎన్నికల ముందు పెంచుతూనే పోతామంటే సంక్షేమ పథకాలు పెంచుతారని అనుకున్నామని కానీ రెట్లన్నీ పెంచి ప్రజల నడ్డి విరుస్తాడని అనుకోలేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా వీరికి టిడిపి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఎం ఎల్ ఏ అభ్యర్థి డా బి వి జయనాగేశ్వర రెడ్డి ఆహ్వానించారు.

## శని త్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి ప్రత్యేక పూజలు..



కర్నూలు జిల్లా ప్రతినిధి మార్చి 22 విభారె న్యూస్.. శని త్రయోదశి 23-03-2024. శనివారం త్రయోదశి సందర్భంగా శని భగవానునికి తైలాభిషేకాలు శని హోమాలు నవగ్రహ హోమం జరుగును. ఏలినాటి శని అర్థష్టమశని జాతకంలో శని దోషాలు ఉన్నవారికి శని అనుగ్రహం కొరకు ఈ రోజున శని భగవానుని పూజించవచ్చు శని సంపూర్ణ హోమం సమయం 10:30 గంట లకు శని తైలాభిషేకం : 200/-శని సహిత నవగ్రహ సంపూర్ణ హోమం 3500 /- వివరాల కొరకు సంప్రదించండి 891949591 9898580 6794దేవాలయంఫోన్‌పేగూగుల్ పేనెంబరు.. 8896123777.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి.. --మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ..



కోడుమూరు మార్చి 22 విభారె న్యూస్..గురువారం కోడుమూరు నియోజకవర్గం సి. బెళగల్ మండలం మారందొడ్డి గ్రామంలో వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా నాయకులు కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ వివాహ కార్యక్రమం అనంతరం మారందొడ్డి గ్రామంలో పర్యటించిన పరిగెల మురళీకృష్ణ గ్రామ ప్రజలందరికీ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మురళీకృష్ణ అన్న అభిమానులు పాల్గొన్నారు...

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించండి.. --మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ..



కోడుమూరుమార్చి22విభారె న్యూస్..గురువారం కోడుమూరు నియోజకవర్గం సి. బెళగల్ మండలం మారందొడ్డి గ్రామంలో వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా నాయకులు కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ వివాహ కార్యక్రమం అనంతరం మారందొడ్డి గ్రామంలోపర్యటించినపరిగెలమురళీకృష్ణగ్రామ ప్రజలందరికీఓటును అభ్యర్థించారు. స్థానిక నాయకులు కార్యకర్తలుమురళీకృష్ణఅన్నఅభిమానులు పాల్గొన్నారు...

## మాథెమాటిక్స్ పరిక్ష కు జిల్లాలో 2688 మంది గైర్హాజరు

-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 22-నంద్యాల జిల్లా నందు మాథెమాటిక్స్ పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు . నంద్యాల జిల్లాలో 134 పరీక్షా కేంద్రాలలో 28599 విద్యార్థులకు గాను 25911 విద్యార్థులు ( 90.6 శాతం ) పరీక్షకు హాజరయ్యారు. 2688 మంది. విద్యార్థులు గైర్హాజరు కావడం జరిగిందని డీఈ వో సుధాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు . జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 49 పరీక్షాకేంద్రాలను తనిఖీలు చేశారని అదేవిదంగా స్టేట్ అబ్జర్వర్ గారయిన ఆర్ ఎస్‌గంగభవాని10 పరిక్ష కేంద్రాలను తనిఖీ చేశారన్నారు . మొత్తం59 పరీక్షా కేంద్రాలను శుక్రవారం తనిఖీలు చేశారు. సమస్యాత్మాక కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి సజావుగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు .

## సిద్ధం బస్సు యాత్ర ను విజయవంతం చేయండి:మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 22-నంద్యాల లో 28 వతేదిన సిద్ధం బస్సు యాత్ర ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 34వ వార్డు వెంకటాచలం కాలనీ నుండి మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో యువత టీడీపీ నుండి వైసీపీ సొంత గూటికి చేరడం జరిగింది. వీరందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ. .. నాడు వీరంతా వైసీపీలో ఉన్న యువకులు నేడు తిరిగి తమ గూటికి చేరడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధికి ఆకర్షితులైన వీరంతా పార్టీ భలోపేతానికి, నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి విజయానికి కృషిచేయాలని కోరారు. యువతే జగన్ మోహన్ రెడ్డికి స్టార్ క్యాంపైనర్లని కితాబిచ్చారు. పార్టీలో చేరిన వారు శేఖర్, నరసింహులు, చింటు, రఫీ, పక్షా, శివ, శ్రీనాథ్, వంశీ వారి మిత్రబృందం, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## భగత్ సింగ్ 93 వ వర్ధంతి

### ఘనంగానివాళులర్పించిన ::పీ డీ ఎస్ యూ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 22-నంద్యాల పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పీ డీ ఎస్ యూ అధ్వర్యంలో భగత్ సింగ్ 93 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన పీ డి ఎస్ యూ నాయకులు. ఈ కార్యక్రమానికి పీ డీఎస్ యూ నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల 93 వ వర్ధంతి సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష,ఉన్మాద దాడులకు వ్యతిరేక పోరాడాలన్నారు. వలస పాలకుల దోపిడీ పీడనలకు వ్యతిరేకం గా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో నిద్రపోయి 23 సంవత్సరాల ప్రాంతంలోనే ఉరికొయ్యలపై ఊయలలూగి చెరసాలలను హేళన చేసి అమరత్వం పొందిన వీరులు భగత్ సింగ్,రాజగురు, సుఖదేవులు నేటి తరానికి స్ఫూర్తి కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పీ డీ ఎస్ యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు,నాయకులు చంద్ర, సతీష్,శివ,సూర్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.


## శాంతి భద్రతలకు రాజకీయ నాయకులు సహకరించాలి: జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 22-త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఎలక్షన్ కమిషన్ వారు ఇచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలలో ఉన్న నేపథ్యంలో, ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరుగుటకు పోలీస్ శాఖ వారు తీసుకుంటున్న ముందస్తు చర్యల గురించి మరియు ఎలక్షన్ ముగించే వరకు అభ్యర్థులు, నాయకులు ఏ విధంగా నడుచుకొని శాంతి భద్రతలకు సహకరించాలని అనే విషయం మీద నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి పలు సూచనలు చేసారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. సభలు సమావేశాల ఏర్పాట్ల కొరకు నియమావళిపార్టీ లేదా అభ్యర్థి స్థానిక పోలీస్ అధికారులకు సభ నిర్వహించే ప్రదేశం, సమయాన్ని ముందుగానే తెలియజేయాలన్నారు , సభ ఏర్పాటు విషయంలో నిషేధాత్మక లేక నిర్బంధాత్మక ఆదేశాలు ఉన్నాయా లేదా అనేది సరిచూసుకోవాలని సూచించారు , సభలలో లౌడ్ స్పీకర్లు వినియోగించేందుకు ముందుగానే సంబంధిత అధికారికి లిఖితపూర్వకంగా అభ్యర్థన సమర్పించి అనుమతి పొందాలని కోరారు .ర్యాలీ నిర్వహించే పార్టీ/అభ్యర్థి కార్యక్రమం ప్రారంభించే సమయం, ప్రదేశం, వెళ్లే మార్గం, ముగింపు సమయం, ప్రదేశం తదితర విషయాలను ముందుగానే నిశ్చయించుకోవాలని,దానిని సంబందిత అదికారులకు ముందుగానే తెలియజెయ్యాలన్నారు.. దానికి అతిక్రమించకుండా ఊరేగింపు సాగే ప్రదేశాల్లో ఏవైనా నిర్బంధాత్మక ఆదేశాలు అమలులో ఉన్నాయా అనేది సరిచూసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ నిష్పక్షపాతంగా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దీనికి కావాల్సిన రక్షణ ఏర్పాట్లను పోలీస్ శాఖ తరపున శక్తి వంచన లేకుండా అందజేస్తామని ప్రజలు స్వేచ్ఛగా నిర్భయంగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవలని నంద్యాల జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి కళ్యాణం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 22-అహోబిలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు నంద్యాల గిరినాథ్ సెంటర్ నందు హిందూ అన్నదాన సత్రం వారి అధ్వర్యంలో "శ్రీ లక్ష్మి నృసింహా స్వామి వారి కళ్యాణ" అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు , కళ్యాణం తదుపరి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు .భక్తులు అత్యధికంగా స్వామి వారి కళ్యాణ తిలకించి, మహా మంగళహారతి స్వీకరించి, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు.



## మే 1 నుంచి వేసవి శిక్షణ క్రీడా శిబిరాలు...ప్రారంభం...

### డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఎం ఎన్ వి రాజు...

నంద్యాల స్పోర్ట్స్ న్యూస్ :- నంద్యాల పట్టణం జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ ఎం ఎన్ వి రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నంద్యాల వారు జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతంలో వివిధ క్రీడా కేంద్రాలు 50 క్రీడా శిక్షణ శిబిరాలు మే 1 నుండి 31 వరకు అన్ని క్రీడా విభాగాలలో వేసవి కూడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ జిల్లా అధికారి ఎన్ ఎన్ వి రాజు తెలిపారు, ° 14 సంవత్సరాల వయసులో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు క్రీడా శిక్షణ ఇచ్చి వారికి ప్రతిరోజు శిక్షణ కొరకు ఎంపిక చేసి ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో ఉత్తమ క్రీడాకారులను గుర్తించి క్రీడాకారులను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దరమే జిల్లా స్పోర్ట్స్ అథారిటీ లక్ష్యంగా తెలిపారు, శిక్షణ శిబిరాల కోసం పీఈటీలు మరియు ఫిజికల్ డైరెక్టర్లు జాతీయస్థాయి సీనియర్ ప్లేయర్స్ ఐదు నాలుగు 05-04-24 లోపు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో పద్మావతి నగర్ కార్యాలయంలో సంప్రదించవలెను,

## ఉచిత ఆరోగ్య శిబిరం తనిఖీ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 22-. నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్ .వెంకటరమణ శుక్రవారం నాడు అహోబిలం లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ను తనిఖీ చేశారు. అలాగే అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నరసాపురం గ్రామములో నిర్వహించుచున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మికముగా తనిఖీ చేశారు . డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష క్యాంపుకు వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పరచుకోవాలని వారికి కావలసిన చికిత్సను వెనువెంటనే అందించి తగు ఆరోగ్య సూచనలు అందించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్షం వహించినచో వైద్యులకు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది కి కఠినమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు .

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190